క్లుప్తంగా

ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు

మహేశ్వరం: మండల పరిధిలోని ఘట్టుపల్లి వీరాంజనేయస్వామి, అమీర్‌పేట్ సీతారామాంజనేయస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో స్వామివారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం, పుష్పలంకరణతో పాటు తమలపాకులతో అర్చన పూజా కార్యక్రమాలు చేశారు. ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో దంపతులు సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆర్వోప్లాంట్ ఏర్పాటు



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి దంపతులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేటలోని ప్రభుత్వ పాల్‌టెక్నిట్ కళాశాలకు శనివారం మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు తమ సొంత నిధులతో ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టల్ విద్యార్థులు తాగునీటికి పడుతున్న ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువావడంతో సొంత నిధులతో ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేశఋామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంతో శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ బంగారు బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

పరామర్శ



టిక్లీనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్

మహేశ్వరం: మండల పరిధిలోని కేసీ తండాకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు రాత్లావత్ టిక్లీ నాయక్ ఇటీవల మరణించడంతో శనివారం వారి కుటుంబాన్ని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి శనివారం పరామర్శించారు. రాత్లావత్ టిక్లీనాయక్ వార్డు సభ్యురాలిగా మహేశ్వరం గ్రామంతో పాటు కేసీ తండా అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం గంగారం తండాకు చెందిన మునావత్ ద్రోణి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో శివగంగ ఆలయ చైర్మన్ అల్లె కుమార్, మాజీ ఎంపీపీ రాత్లావత్ సునీతానాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాత్లావత్ అంధ్యానాయక్, ఆవుల యాదయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శాంతినాయక్, కాంగ్రెస్ నాయకులు పాండునాయక్, రవినాయక్ పలువురు పాల్గొన్నారు.

అదనపు బస్సులు నడపాలని వినతి



మిధాని డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాలాపూర్ వాసులు

బడంగ్‌పేట్: బాలాపూర్ గ్రామానికి అదనపు బస్సులు నడపాలని కోరుతూ.. శనివారం మిధాని డిపో మేనేజర్‌కు బాలాపూర్ వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో మిధాని డిపో నుంచి రోజుకు 5 నుంచి 6 బస్సులు నడిచేవని,. ఇప్పుడు ఒక్కటే నడుస్తోందన్నారు. 102ఎం బస్ బాలాపూర్ నుంచి కోఠికి తిరిగి కోఠి నుంచి బాలాపూర్ వచ్చేసరికి రెండు గంటలకు పైగా సమయం తీసుకుంటుందన్నారు. రేవంత్ సర్కారు ఉచిత బస్ సౌకర్యం ఇచ్చిన బాలాపూర్ వాసులకు అందని ద్రాక్షగానే మిగిలిపోయిందన్నారు. దయచేసి మరో మారు విచారణ చేసి బాలాపూర్‌కు రద్దు అయిన బస్సులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు బాల్‌నింగని జంగయ్య, కార్యగారి శ్రీధర్, కప్పాటి ఆంజనేయులు, సురేందర్, రవి, బొర్ర రమేశ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

చెరువులకు జలకళ

- కనువిందు చేస్తున్న మత్తళ్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

తుక్కుగూడ: నిన్నమొన్నటి వరకు కురిసిన వర్షాలతో చెరువులకు జలకళ సంతరించుకుంది. పురపాలక సంఘం పరిధి మంఖాల్ చెరువు, తుక్కుగూడ సూరం చెరువు, రావిర్యాల పెద్ద చెరువు నిండుకుండలా కనవిందు చేస్తున్నాయి. 30 ఏళ్ల చరిత్రలో ఎరుగని రీతిలో అడుగంటిన చెరువులు కాస్త.. 2020 అక్టోబర్‌లో కురిసిన కుండపోత వర్షాలకు అవన్నీ నిండిన విషయం తెలిసిందే. ఇక నాటి నుంచి కురుస్తున్న వర్షాలతో చుక్కనీరు తగ్గలేదు.

గొలుసుకట్టు..

పుర పరిధి బాగ్ మంఖాల్ చెరువు నిండితే.. పులిందర్ వాగు నుంచి నీరు రావిర్యాల చెరువులోకి, సూరం చెరువు నిండితే కాల్వల ద్వారా బొమ్మల కుంట నుంచి పులిందర్ వాగులో కలిసి రావిర్యాల చెరువులోకి నీరు వస్తుంది. జిల్లాలోనే అతి పెద్ద చెరువులో రావిర్యాల చెరువు ఒక్కటి. ఈ చెరువును 16వ శతాబ్దంలో నిజాం పాలకులు నిర్మించారు. 1.5 టీఎంసీ నీరు నిల్వ ఉండే సామర్థ్యం కలిగిన చెరువు ఇది. ఈ చెరువు కింద రావిర్యాల, ఆదిబట్ల తదితర ప్రాంతాల రైతులు ఒకప్పుడు వందల ఎకరాల భూమిని సాగు చేసే వారు.



రావిర్యాల చెరువు

కబ్జాకు గురైన కాల్వలు

బాగ్ మంఖాల్ నుంచి రావిర్యాల చెరువులోకి నీరు వచ్చే పులిందర్ వాగు, సూరం చెరువు నుంచి బొమ్మలకుంట నీరు వచ్చే కాల్వలను పూర్తిగా రియల్టర్లు కబ్జా చేసి, ధ్వంసం చేశారు. ఇదే విషయమై స్థానికులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి.

నీటమునిగిన పంటలు

తుక్కుగూడ సూరం చెరువు, రావిర్యాల చెరువులు నెల రోజులుగా అలుగు పోస్తున్నాయి. రావిర్యాల చెరువు 40 ఏళ్ల అనంతరం మత్తడి దుంకుతోందని స్థానికులు తెలిపారు. చెరువు నిండుకుండలా మారడంతో చాలా మంది రైతుల పంటపొలాలు నీట మునిగాయి. చెరువు నుంచి తూముల ద్వారా నీరు వెలుపలకు పంపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వారి విజ్ఞప్తి మేరకు గత నెల 27న ఇరిగేషన్ అధికారులు.. రావిర్యాల చెరువును సందర్శించారు. నీట మునిగిన పొలాలను పరిశీలించి, రైతులు నుంచి వివరాలను సేకరించారు.



దిగువకు పారుతున్న జలపాతం

రిజర్వేషన్లు అడ్డుకుంటున్నది ప్రతిపక్షాలే

కందుకూరు: బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకొని రిజర్వేషన్ల వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్‌గౌడ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేర్చి ఉంటే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, అదేవిధంగా గవర్నర్ బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేదికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం నేరమా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో లేవన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకొని రిజర్వేషన్ల వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుంది ఎవరో, బీసీలను రాజకీయంగా వాడుకుంటుంది ఎవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని శంఖించకుండా అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో మద్దతు తెలపాలని కోరారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

ఆమనగల్లు: విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులందరూ కష్టపడి చదువుకోవాలని తలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఫ్రెషర్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిననాటి నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. యుక్త వయసులో దురలవాట్లకు లోనుకాకుండా..విద్యనభ్యసించి ఉన్నతంగా రాణించాలన్నారు. అనంతరం కళాశాలకు రూ.5 లక్షల విలువైన మెటీరియల్ బహుకరించిన ఉన్నతి, శిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుధాకర్ రెడ్డి, ఎన్ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య, మాజీ సర్పంచ్‌లు జోతయ్య, రఘుపతి, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, కళాశాల సిబ్బంది కృష్ణకాంత్, షణ్ముకరెడ్డి, సాయిరణీష, విజయ్‌కుమార్, సంతోష్‌కుమార్, పరమేశ్, వెంకన్న, పద్మ, గార్గేయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవుట్ లేక తీవ్ర ఇబ్బందులు

బడంగ్‌పేట్: అవుట్‌లెట్ లేని డ్రైనేజీ వ్యవస్థతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, 24వ డివిజన్ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి ఆరోపించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 24, 26వ డివిజన్‌లోని వేంకటేశ్వరకాలనీ, సాయిహోమ్స్ కాలనీల్లో డ్రైనేజీ పైప్ లైన్లు ఉన్నప్పటికీ అవుట్‌లెట్ లేకపోవడంతో డ్రైనేజీ లైన్లన్నీ నిండి పొంగిపొర్లుతున్నాయన్నారు. దీంతో కాలనీల ప్రజలు దుర్వాసన భరించలేకపోతున్నారన్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదని గత ఐదు సంవత్సరాలుగా ఉందన్నారు. వర్షాకాలంలో మరింత అధికంగా ఉంటుందన్నారు. కాలనీవాసులు తమ దృష్టికి తీసుకురావడంతో శానిటేషన్ సిబ్బందిని పిలిపించి తాత్కాలింగా ఉపషమనం కల్పించామన్నారు. శాశ్వత పరిష్కారానికి 600 ఎంఎం డయా, ఆర్‌సీసీ పైప్‌లు వేయాలన్నారు. ఈ సమస్యను కమిషనర్ పి.సరస్వతి దృష్టికి తీసుకెళ్లగా డీఈఈ వెంకన్నకు సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. త్వరగా సమస్య పరిష్కరించేలా చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేశ్వరకాలనీ అధ్యక్షుడు వెంకటాచారి, భీమ్‌రెడ్డి, దాసు, జనార్దన్, ప్రీతమ్‌నాయక్, మోహన్‌నాయక్, వెంకటేశ్‌చారి తదితరులు ఉన్నారు.



డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్న నాయకులు

మహాసభలను జయప్రదం చేయండి

బడంగ్‌పేట్: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల ఇన్‌చార్జి దాసరి బాబు కోరారు. ఈ మేరకు శనివారం బడంగ్‌పేట్‌లోని బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14, 15వ తేదీల్లో తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500ల మంది కార్మికులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వేలాది మంది మున్సిపల్ కార్మికులతో బహిరంగ సభ ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గ సంక్షేమమే ధ్యేయంగా ఉద్యమించేందుకు చర్చించి, వారి సమస్యల పరిష్కారం కోసం ముందుకు వెళ్లనున్నట్లు వివరించారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ధనలక్ష్మి, నర్సింగ్, బాబు, సునీల్, మల్లేశ్, మాధవులు, జంగమ్మ, యశోధ, మహేశ్వరి, వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న ఎల్లయ్య

హస్తినాపురం: తెలంగాణ రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం రూ.26, సూపర్‌వైజర్లకు రూ.35 వేలు చెల్లించాలని రంగారెడ్డి జిల్లా జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రెండవ మహాసభలో ఎల్లయ్య పాల్గొని మాట్లాడారు. మరణించిన కార్మికుల, అనారోగ్యానికి గురైన ఉద్యోగస్తుల కుటుం సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ రూ.8లక్షలు కార్మికులకు రెండు పడకగదుల ఇళ్లు, రేషన్ కార్డులు, మంజూరు చేయాలన్నారు. నగర విస్తరణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సిబ్బందిని నియమించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 14, 15న తుర్కయంజాల్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు.

ముగిసిన క్రీడాపోటీలు

కొందుర్గు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన 69వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీలకు నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై తలపడ్డారు. ఎంఈఓ గాయత్రీదేవి పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ అండర్–17 బాలుర విభాగంలో కొందుర్గు ప్రథమ బహుమతికి ఎంపిక కాగా, కేశంపేట ద్వితీయ బహుమతికి ఎంపికైంది. అదేవిధంగా బాలికల విభాగంలో కొత్తూరు ప్రథమ, చౌదరిగూడ ద్వితీయ, కబడ్డీ అండర్–14 బాలుర విభాగంలో ఫరూఖ్‌నగర్ ప్రథమ, కేశంపేట ద్వితీయ, బాలికల విభాగంలో ఫరూఖ్‌నగర్ ప్రథమ, కొత్తూరు పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారు.

విద్యార్థులు పోటీపరీక్షల్లో పాల్గొనాలి

ఎంఈఓ మనోహర్

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎంఈఓ మనోహర్ అన్నారు. శనివారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో మహబూబ్‌నగర్ జోనల్‌స్థాయి మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు షాద్‌నగర్, వనపర్తి విద్యార్థుల మధ్య హోరాహోరిగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యనభ్యసించాలన్నారు. ఇలాంటి పోటీపరీక్షలు విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీఎం గోపాల్‌రెడ్డి, డీజీఎం వెంకట్‌రెడ్డి, జ్యూరీ సభ్యులు శ్రీకాంత్, మచ్చేందర్, స్వాతి, గౌతమి, ఆర్డీ అనిల్ కుమార్, హెచ్‌ఆర్ సతీశ్, కో–ఆర్డినేటర్ నితిన్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవి, ఏఓ శ్రీధర్, అకాడమిక్ డీన్ అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ మనోహర్

'విద్యార్థుల భవిష్యత్‌పై కాంగ్రెస్ నిర్లక్ష్యం'

హస్తినాపురం: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను నిర్లక్ష్యం చేస్తోందని వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల కోరారు. ఫీజీ రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా బీజేపి కార్యదర్శి నరేశ్‌యాదవ్ హస్తినాపురం సెంట్రల్‌లో చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షా రెండో రోజు ఎంపీ ఈటల హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని, వెంటనే స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, గణేశ్, వంగ మధుసూదన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ

హస్తినాపురం: అయ్యప్ప భక్తి పరమార్థం గురుస్వాముల సేవాభావం భక్త సమాజానికి అందిస్తున్న ఆధ్యాత్మిక మార్గదర్శకమని ఈ భక్తి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఎంపీ ఈటల అన్నారు. కర్మన్‌ఘాట్ హరిహరక్షేత్ర అయ్యప్ప దేవాలయంలో రమణగురుస్వామి గానం చేసిన శబరియాత్ర 16వ వాల్యూమ్,శరరణామృతం–5వ ఎడిషన్‌ను శనివారం ఎంపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శశిధర్, చంద్రారెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, గంటి నాగేశ్ గురుస్వామి పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి

షాద్‌నగర్: పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి అన్నారు. పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం ఫరూఖ్‌నగర్‌లోని గుండుగేరి కమ్యూనిటీ హాల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణుల విషయంలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని పంపిణీ చేస్తోందన్నారు. చిన్నారులకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే తల్లిదండ్రులు సమీపంలో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్సలు చేయించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు. అదేవిధంగా గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసూతి చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ, వెంకటమ్మ, అలియా సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అక్షరాభ్యాసం

షాబాద్: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చేవెళ్ల ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీఓ హెప్సిబా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, ఆరునెలల చిన్నారులకు అన్నప్రాసన, పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు చేశారు. తల్లులు తమ ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించుకోవడం ద్వారా ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా పోషకాహార ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సృజనవాణి, జ్వలరాణి, పారిజాత, ఏఎన్‌ఎంలు సుజాత, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

చిరుధాన్యాలు విధిగా తీసుకోవాలి

కొందుర్గు: గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలు, గుడ్లు, పాలు విధిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత సూచించారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఇంద్రానగర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనుసూజ, ఊర్మిళ, వసంత, ప్రమీల, పుష్ప, శోభారాణి, కవిత, భారతి, మంగమ్మ, విజయ పాల్గొన్నారు.



షాద్‌నగర్: మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి



కొందుర్గు: పోషకాహార వారోత్సవాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు



షాబాద్: చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ హెప్సిబా, సూపర్‌వైజర్లు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

షాద్‌నగర్‌రూరల్: ప్రతి ఒక్కరూ పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అండాలు సూచించారు. పోషణ మాసంలో భాగంగా శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణులు పాలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. పోషకాహారంతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజ్, అంగన్‌వాడీ టీచర్లు హేమలత, సుజాత, సమిత, పద్మావతి, పార్వతి, కవిత, స్వాతి, రంగమ్మ, సక్కుబాయి, అంగన్‌వాడీ ఆయాలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ అండాలు

గ్రామాల అభివృద్ధికి కృషి

చేవెళ్ల: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని గొల్లపల్లి మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. మండలంలోని గొల్లపల్లి అనుబంధ గ్రామమైన ధర్మసాగర్‌లో హెచ్‌ఎండీఏ నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయన్నారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ నాయకులు రాజీరెడ్డి, రాంచంద్రారెడ్డి, విఘ్నేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగికి విరమణ సహజం

పంచాయతీరాజ్ డీఈఈ గణేశ్, ఎస్‌టీఓ లక్ష్మణ్

చేవెళ్ల: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సహజమేనని పంచాయతీరాజ్ డీఈఈ గణేశ్, చేవెళ్ల ఎస్టీఓ లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని ఓఫాంహౌజ్‌లో శనివారం ఇటీవల పదవీ విరమణ పొందిన పీఆర్ డిపార్టుమెంట్ సీనియర్ అసిస్టెంట్ ప్రేమలత పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమలత స్టీవెన్ దంపతులను ఆయా శాఖల అధికారులు, సిబ్బంది బంధువులు ఘనంగా వీడ్కోలు తెలిపి సన్మానం చేశారు. అందరితో కలిసి మెలసి ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలకరించే ప్రేమలత పదవీ విరమణ అతనంతరం శేషజీవితం ఆనందంగా గుడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్, అధికారులు ఆశాజ్యోతి, హనీష, ప్రశాంత్, శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా డీపీఆర్‌ఓ ప్రభాకర్, రిటైర్డు డీఈఈ జగన్‌రెడ్డి, నాయకులు పి.ప్రభాకర్, మోకురం నర్సింలు, జేరాజు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పీఆర్ సీనియర్ అసిస్టెంట్ ప్రేమలత దంపతులను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది